క్లుప్తంగా

అక్రమ మద్యం పట్టివేత



సోదాలు నిర్వహిస్తున్న ఎక్సైజ్ సిబ్బంది

చిలప్‌చెడ్(నర్సాపూర్): కిరాణా దుకాణంలో అక్రమంగా అమ్ముతున్న మద్యాన్ని పట్టుకున్నామని ఎక్సైజ్ సీఐ పద్మ తెలిపారు. గ్రామానికి చెందిన జూల దుర్గయ్య కిరాణా దుకాణం నడుపుతూ అక్రమంగా బెల్ట్ దుకాణం నిర్వహిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందడంతో దాడి చేసి రూ.5 వేల విలువ చేసే మద్యాన్ని పట్టుకుని సీజ్ చేశామని చెప్పారు. దుర్గయ్యపై కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు.

రూ.9 వేల ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న యువజన సంఘం

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల పరిధిలోని గంగారం గ్రామానికి చెందిన పెద్ద దుర్గయ్య వారం రోజుల క్రితం మృతి చెందాడు. అతడి కుటుంబానికి గురువారం గ్రామ అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు రూ.9 వేలు ఆర్థిక సహాయం అందజేసి, పరామర్శించారు. అధ్యక్షుడు సతీష్, ఉపాధ్యక్షుడు అజయ్, కార్యదర్శి ప్రభాకర్, నాగరాజు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా కబడ్డీ పోటీలు



కబడ్డీ పోటీలు ప్రారంభిస్తున్న సంతోష్‌రావు

కౌల్దారం(నర్సాపూర్): దసరా పర్వదినం సందర్భంగా కోనాపూర్ గ్రామంలో గురువారం గ్రామస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభమయ్యాయి. సర్పంచ్ రమేష్, ఉపసర్పంచ్ మధుసూదన్ రెడ్డి, గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బాగయ్య సౌజన్యంతో పోటీలను ఏర్పాటు చేశారు. శారీరక దారుఢ్యానికి మనో వికాసానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల యువజన అధ్యక్షుడు సంతోష్ రావు, తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువులతో ఎన్నో లాభాలు



వ్యవసాయ పద్ధతులను వివరిస్తున్న విద్యార్థులు

నర్సాపూర్ రూరల్: సేంద్రియ ఎరువులతో పంటలు సాగు చేసుకుంటే ఎన్నోలాభాలున్నాయని కొడిపల్లి మండలం తునికిలోని డి.రామానాయుడు ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్, కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో అగ్రికల్చర్ కోర్సు విద్యార్థులు రైతులకు సూచించారు. వారు గురువారం మండలంలోని పెద్ద చింతకుంటలో గ్రామ చిత్ర పటాన్నివేసి వ్యవసాయ సాగు పద్ధతుల గురించి వివరించారు. రసాయన ఎరువుల వాడకంతో జరిగే నష్టం, సేంద్రియ ఎరువులతో వచ్చే లాభాలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుండె శివకుమార్, ఉప సర్పంచ్ నాగరాజ్, కేవీకే శాస్త్రవేత్త నర్కర్, భార్గవి, అగ్రికల్చర్ విద్యార్థులు, రైతుల పాల్గొన్నారు.

అక్రమంగా నరికిన కలప స్వాధీనం



అక్రమ కలపను స్వాధీనం చేసుకున్న ఫారెస్ట్ అధికారులు

పెద్దశంకరంపేట(మెదక్): పెద్దశంకరంపేట రేంజ్ పరిధిలోని పాపన్నపేట మండలం అబ్లాపూర్ వద్ద అనుమతి లేకుండా నరికిన టేకు కలపను స్వాధీనం చేసుకున్నట్టు రేంజ్ డిప్యూటీ అధికారి శ్రీనివాస్‌నాయక్ గురువారం తెలిపారు. అబ్లాపూర్‌కు చెందిన చాకలి నర్సయ్య తన పొలం వద్ద అనుమతి లేకుండా నరికిన 20 దుంగలను గ్రామస్తుల సమాచారం మేరకు స్వాధీనం చేసుకున్నామని వాటి విలువ రూ.1.20 లక్షలు ఉంటుందన్నారు. అనుమతి లేకుండా చెట్లను నరకితే కఠిన చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో బీట్ ఆఫీసర్లు ప్రవీణ్, రమేష్, అజీజ్ తదితరులున్నారు.

లలిత త్రిపుర సుందరీదేవిగా దర్శనం

దేవి శరన్నవరాత్రోత్సవాలు జిల్లా వ్యాప్తంగా అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా గురువారం దుర్గమ్మ ఆలయాలు, మండపాలు భక్తులతో సందడిగా మారాయి. వివిధ పార్టీల నాయకులు, విద్యార్థినులు, మహిళలు అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలుచేసి మొక్కులు తీర్చుకున్నారు. కొన్ని చోట్ల మహిళలు కోలాటాలు, సామూహిక కుంకుమార్చనల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాలు జరిగాయి.



తూప్రాన్: తూప్రాన్‌లో కోలాటం ఆడుతున్న యువతులు



చిన్నశంకరంపేట(మెదక్): కొర్విపల్లిలో లలిత త్రిపుర సుందరిదేవిగా అమ్మవారు



చిలప్‌చెడ్(నర్సాపూర్): జగ్గంపేటలో అమ్మవారి సన్నిధిలో మహిళలు



టేక్మాల్(మెదక్): బొడ్మట్‌పల్లిలో దుర్గమ్మకు పూజలు చేస్తున్న భక్తులు



రేగోడ్: రేగోడ్‌లో దుర్గామాత



శివ్వంపేట(నర్సాపూర్): చండిలో లలిత త్రిపుర సుందరీదేవిగా చండికాంబ



చేగుంట(తూప్రాన్): చేగుంట హనుమాన్ దేవాలయంలో కుంకుమార్చన నిర్వహిస్తున్న భక్తులు

కొనసాగుతున్న వాహనాల తనిఖీ

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలోని కోళాపల్లి పాత టోల్‌ప్లాజా వద్ద ఏర్పాటు చేసిన పోలీస్ చెక్‌పోస్టు వద్ద తనిఖీలు కొనసాగుతున్నాయి. గురువారం చెక్‌పోస్టును అల్లాదుర్గం సీఐ జార్జ్ తనిఖీ చేశారు. అనంతరం పలు వాహనాలను తనిఖీ చేశారు. ఎన్నికల నిబంధనలు అమలులో ఉండడం వల్ల ప్రజలు ఆధారాలు లేకుండా రూ.50 వేల కంటే ఎక్కువ నగదు తరలిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎస్ఐ బాలరాజు, సిబ్బంది రాజు తదితరులున్నారు.

రూ.80 వేలు నగదు సీజ్

అల్లాదుర్గం(మెదక్): అల్లాదుర్గం చౌరస్తా వద్ద నిర్వహించిన వాహన తనిఖీల్లో భాగంగా పోలీసులు రూ. 80 వేలు నగదు సీజ్ చేశారు. నారాయణఖేడ్ నుంచి హైద్రాబాద్‌కు వెళ్తున్న కారును గురువారం తనిఖీ చేయగా ఎటువంటి ఆధారాలులేని రూ.80 వేలు పట్టుకున్నట్లు ఎస్ఐ ప్రవీణ్‌రెడ్డి తెలిపారు. యూసుఫ్‌గూడకు చెందిన మహ్మద్ అలీ తన కారులో తరలిస్తున్న నగదుకు సరైన ఆధారాలు, పత్రాలు చూపించకపోవడంతో డబ్బును సీజ్‌చేసి సంగారెడ్డి ట్రెజరీలో జమ చేశామని తెలిపారు.



కోళాపల్లి చెక్‌పోస్టు వద్ద తనిఖీలు చేస్తున్న సీఐ జార్జ్

డ్రైనేజీలు శుభ్రపరచడం లేదు..

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని ధరిపల్లి గ్రామంలో మురికి కాలువలు తీయడంలేదని పంచాయతీ వార్డు సభ్యుడు కుమ్మరి ప్రవీణ్ డీపీఓకు ఫిర్యాదు చేశారు. ధరిపల్లి గ్రామంలో ఆరు నెలలుగా మురుగు కాలువల శుభ్రం చేయడంలేదన్నారు. గ్రామ కార్యదర్శి, సర్పంచ్‌కు చెప్పినప్పటికీ పట్టించుకోవడంలేదని వాపోయారు. ఈ విషయంపై అధికారులు స్పందించి గ్రామంలో డ్రైనేజీలు శుభ్రం చేయాలని కోరారు.



డ్రైనేజీలలో పేరుకుపోయిన మురుగు

జీపీ కార్మికులకు వస్త్రాల పంపిణీ

కౌడిపల్లి(నర్సాపూర్): మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి కొడుకు పుట్టినరోజు సందర్భంగా అతనితోపాటు మాజీ ఎంపీపీ పద్మ నర్సింహారెడ్డి దివంగత మాజీ జెడ్పీ వైస్‌చైర్మన్ ఆశిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కౌడిపల్లి గ్రామ పంచాయతీ కార్మికులకు వస్త్రాలు పంపిణీ చేశారు.

45 రోజులు కీలకం

కర్ణాటక ఎమ్మెల్యే ప్రభుచౌహాన్

సంగారెడ్డి: ముఖ్యమంత్రి కేసీఆర్ నిరంకుశ, కుటుంబ పాలనకు ప్రజలు చరమగీతం పాడే సమయం ఆసన్నమైందని కర్ణాటక ఎమ్మెల్యే ప్రభుచౌహాన్ అన్నారు. గురువారం నియోజకవర్గం విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో అవినీతి పాలనను అంతం చేసి బీజేపీని గెలిపించాలని కోరారు. రానున్న 45 రోజులు చాలా కీలకమని, కష్టపడి బీజేపీ అభ్యర్థులను గెలిపించేందుకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని కోరారు. సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షులు నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉర్సు ఉత్సవాలు



టేక్మాల్‌లో దర్గా

టేక్మాల్(మెదక్): టేక్మాల్‌లో ఫైజాని హౌసే ఆజం దస్తగీర్ జల్సా ఉత్సవాలు దర్గా పీఠాధిపతి సయ్యద్ అహ్మద్ నూరుల్లా హుసేని హుసేని ఖాద్రి ఆధ్వర్యంలో నిర్వహిస్తారని మండల కో–ఆప్షన్ సభ్యులు మజహర్ గురువారం తెలిపారు. శుక్రవారం సాయంత్రం హజ్రత్ మొహమ్మద్ మారూఫ్ షాహిద్ అల్లా దర్గాలో ఫైజాని హౌసే ఆజం దస్తగీర్ జల్సా నిర్వహిస్తారని తెలిపారు. ఉత్సవాలలో కుల మతాలకు అతీతంగా అందరూ పాల్గొనాలని, రాత్రి అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు.

కాలువలో గుర్తు తెలియని మృతదేహం



తూప్రాన్: పట్టణ సమీపంలోని తూప్రాన్–గజ్వేల్ రహదారిపై అల్లాపూర్ శివారులోని కట్టుకాలువలో గుర్తుతెలియని వృద్ధుడి మృతదేహం లభ్యమైనట్టు ఎస్ఐ శివానందం గురువారం తెలిపారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరి మృతదేహాన్ని పరిశీలించామని, సుమారు 60 నుంచి 70 ఏళ్ల వయస్సు ఉండొచ్చని చెప్పారు. పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని తెలిపారు.

పత్తి పంట దిగుబడిపై అవగాహన



విత్తనాలపై అవగాహన కల్పిస్తున్న శ్రీకాంత్ రెడ్డి

టేక్మాల్(మెదక్): మండలంలోని బొడ్మట్‌పల్లి గ్రామంలో రైతు అందోల్ విఠల్ వ్యవసాయ క్షేత్రంలో గురువారం నూజివీడు పత్తి విత్తనాల పంట దిగుబడిపై రైతులకు అవగాహన కల్పించారు. నూజివీడు కంపెనీ సీనియర్ రీజినల్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ నూజివీడు పత్తిరకం విత్తనాలు వర్షపాతాన్ని తట్టుకొని రసం పీల్చు పురుగులను తట్టుకునే శక్తి ఉంటుందన్నారు. పంటకు అధికం కాయలు కాయడమే కాకుండా, బలంగా ఉంటుందని ప్రతి రైతు నూజివీడు విత్తనాలను వాడి అధిక దిగుబండి పంటను పొందాలని సూచించారు. వీరభద్ర సీడ్స్ డిస్ట్రిబ్యూటర్స్ శంకరప్ప, వినోద్, నూజివీడు సీడ్స్ మార్కెటింగ్ ఆఫీసర్స్ శివకుమార్ పాల్గొన్నారు.

బీజేపీలోకి బీఆర్ఎస్ వార్డు సభ్యులు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని పీర్యతండాకు చెందిన వార్డుసభ్యులు గ్రామస్తులు బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరారు. బీజేపీ నాయకుడు రఘువీరారెడ్డి, సర్పంచ్ లచ్చానాయక్ ఆధ్వర్యంలో పంచాయతీకి చెందిన వార్డు సభ్యులు అనిత, శోభ, లక్ష్మి, తండావాసులు చెన్య, ఇట్య, శంకర్, జయరాం, చంద్ర్య, అనిల్, మోహన్, గౌరీ, మంజూల, జంకు, శివాని, సాలి, కమ్లి, అరుణ, శాంతి తదితర తండావాసులు గురువారం బీజేపీలో చేరారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కాజిపేట రాజేందర్, పార్టీ మండల అధ్యక్షుడు రాకేష్, కుమార్, నర్సింలు, మధు, రాజు, ప్రభు, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు



ఎంపీ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన రెడ్డిపల్లి నాయకులు



సత్యనారాయణగౌడ్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

చేగుంట(తూప్రాన్): మండలంలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ బీజేపీ నాయకులు ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఉపసర్పంచ్ అంజనేయులు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన పలు వార్డుల నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో నారాయణ, యాదగిరి, పాండు, వెంకటేశం, సురేష్, రవి, యాదగిరి, సత్యం, పెంటయ్య, స్వామి, శాదుల్, కిషన్ తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్‌లోకి వైస్ ఎంపీపీ సత్యనారాయణగౌడ్

చిన్నశంకరంపేట(మెదక్): చిన్నశంకరంపేట వైస్ ఎంపీపీ సత్యనారాయణగౌడ్ మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. గురువారం మెదక్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వైస్ ఎంపీపీతో పాటు ఆయన అనుచరులకు మెదక్ ఎమ్మెల్యే బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే పద్మావేందర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ విధానాలు నచ్చక బీఆర్ఎస్‌లోకి వచ్చిన నాయకులకు సముచిత గౌరవం కల్పిస్తామన్నారు. వైస్ ఎంపీపీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో రెండు సార్లు శాలిపేట నుంచి కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీగా గెలుపొందానని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు ఉన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన సురేష్‌గౌడ్

ఎంఎస్ఎస్ఓ యూత్ అధ్యక్షుడు

చిన్నశంకరంపేట(మెదక్): మైనంపల్లి సోషల్ సర్వీస్ చిన్నశంకరంపేట మండల యూత్ అధ్యక్షుడు సురేష్‌గౌడ్ బీఆర్ఎస్‌లో చేరారు. ఆ పార్టీ మెదక్ కార్యాలయంలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి సమక్షంలో 60 మంది సభ్యులతో కలిసి గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. ఎంఎస్ఎస్ఓ చైర్మన్ రోహిత్ విధానాలు నచ్చకనే బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు.

స్పందించిన అధికారులు



డ్రైనేజీలను శుభ్రం చేస్తున్న పారిశుధ్య కార్మికులు

సాక్షి ఎఫెక్ట్

నర్సాపూర్ రూరల్: 'అధ్వానంగా అంతర్గత రోడ్లు' అనే శీర్షిక గురువారం సాక్షిలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఎంపీఓ శ్రీనివాస్ గురువారం నత్నాయపల్లిని సందర్శించి రోడ్లపై పారుతున్న మురుగు నీటితో పాటు మురుగు కాలువ నిర్వహణ పనులను పారిశుధ్య కార్మికులతో చేయించారు.

ఘనంగా చండీహోమం



చండీహోమంలో పాల్గొన్న భక్తులు

నిజాంపేట(మెదక్): నిజాంపేటలోని హనుమాన్ దేవాయలంలో 19వ వార్షికోత్సవంలో భాగంగా ఆధ్వర్యంలో ఘనంగా చండీహోమం నిర్వహించారు. అర్చకులు మాట్లాడుతూ దుర్గామాత నవరాత్రి ఉత్సవాలలో బాగంగా గురువారం నాడు సరస్వతీ అవతారంలో దర్శనమిచ్చారన్నారు. దుర్గామాత ఆశీస్సులతో ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పురోహితులు వేలేటి లక్ష్మణశాస్త్రి, విశ్వేశ్వర శర్మ, కమిటీ అధ్యక్షుడు సిద్ధరాంరెడ్డి, బట్ట మహేష్, ఆర్ఐ గంగాదర్, జీపీ స్వామి, కరుణాకర్, శ్రీనివాస్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా సద్దుల బతుకమ్మ

జిల్లాలో సద్దుల బతుకమ్మ పర్వదినాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. రకరకాల పూలతో పెద్ద బతుకమ్మలను, గౌరమ్మలను పేర్చి మహిళలు, యువతులు ఉత్సాహంగా ఆడారు. అనంతరం చెరువులో నిమజ్జనం చేశారు.



వైపర్ కాలేజీలో బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న విద్యార్థినులు, మహిళ ఉద్యోగులు



రామాయంపేటలో బతుకమ్మ ఆడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి



కొల్చారం(నర్సాపూర్): రంగంపేటలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



శివ్వంపేటలోని కొదండరామస్వామి ఆలయం వద్ద బతుకమ్మ ఆడుతున్న దృశ్యం



నర్సాపూర్‌లో శివాలయం వద్ద...



కౌడిపల్లిలో..



టేక్మాల్‌లో..



చిలప్‌చెడ్(నర్సాపూర్): జగ్గంపేటలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు